# జనవాహిని




ప్రచురణ : తెలంగాణ | సంపుటి :8 , | సంచిక : 101 | బుధవారం , 21,ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 3/-




## మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

**సర్వసన్నద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం**

సార్వత్రిక ఎన్నికలతేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు.

## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

**6వేల బస్సులు నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడి**

మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే బస్సులు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు.

## దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన

# కాశ్మీర్





దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు.గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను.

**ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నవ్యపథం**

**అడ్డుగోడ తొలగడంతో పురోగామి దిశగా పయనం**

**దేశాభివృద్ధి అంటే..కాశ్మీర్ అభివృద్ధి కూడా**

**కాశ్మీర్‌లో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం**

**వారతస్వ రాజకీయాలపై ఘాటు విమర్శలు**

**370 ఆర్టికల్ సినిమాపై ప్రస్తావన**

## రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

**పెద్దల సభలో అడుగు పెట్టనున్న సోనియా**

**పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు**

రాజ్యసభఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా సోనియాగాంధీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డా గుజరాత్ నుంచి రాజ్యసభకు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## పరువు నష్ట కేసులో రాహుల్‌కు ఊరట

**అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్**

**సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత**

## బిఆర్ఎస్ పొత్తులు

**కాంగ్రెస్ కుట్ర అన్న బండి**

## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

**కృష్ణానది ఒడ్డున కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు**

**ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ**

పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది.



## రూ.8,437 కోట్ల జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

**వాడీవేడిగా రెండోరోజు సమావేశాలు**

**అధికారుల తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు**

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజా సాక్షి

ఆర్థిక సంవత్సరం 2024 -25కి సంబంధించిన బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ప్రవేశపెట్టారు. రూ.8,437 కోట్ల వార్షిక బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఆమె సమర్పించారు. సాధారణ బ్జడెట్ రూ.7937 కోట్లు కాగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు ఆమె వివరించారు.

## దమ్ముంటే అమేథీనుంచే పోటీ చేయండి

**రాహుల్‌కు స్మృతి ఇరానీ సవాల్**

దమ్ముంటే అమేథీలో పోటీ చేయాలని, వయనాడ్‌ను వదలాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి .. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. వయనాడ్ నియోజకవర్గాన్ని వదిలేసి.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం అమేథీలోనే రాహుల్ పోటీ చేయాలని ఆమె అన్నారు. ఒకవేళ రాహుల్ నమ్మకంగా ఉంటే, వయనాడ్‌లో ఆయన పోటీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ సీటుపై ఆయన అమేథీ నుంచి మాత్రమే పోటీ చేయాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ ఛాలెంజ్ చేశారు. యూపీలోని అమేథీ సీటు నుంచి గతంలో స్మృతి ఇరానీపై రాహుల్ గాంధీ ఓడిపోయారు. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో 50 వేల ఓట్ల తేడాతో స్మృతి ఇరానీ గెలుపొందారు. అయితే ఆ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ సీటు నుంచి రాహుల్ విజయం సాధించారు. ఆ స్థానం నుంచి ఆయన 4.3 లక్షల ఓట్ల తేడాతో నెగ్గారు. గతంలో అమేథీ స్థానం నుంచి రాహుల్ గాంధీ మూడు సార్లు విజయం సాధించారు.

## తెలంగాణ బద్ధవ్యతిరేకి రేవంత్ రెడ్డి

**సిఎం కావడం జీర్ణించుకోలేకపోతున్నాం**

**షాద్‌నగర్ బిఆర్ఎస్ సమావేశంలో హరీష్ రావు**



ఒక్కరోజు కూడా జై తెలంగాణ అనని వ్యక్తి, ఒక్కరోజు కూడా అమరుల స్థూపం వద్ద పువ్వు పెట్టని రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ సీఎం కావడం బాధాకరం

## మేడారంలో సందడేసందడి

**భారీగా తరలివస్తున్న భక్తులు**

**నేటినుంచి నాలుగురోజుల జాతర**

**పూనుగొండ్ల పగిడిద్దరాజు గుడిలో ప్రత్యేక పూజలు**

**గద్దెల వద్దకు బయలుదేరిన పగిడిద్దరాజు**

**భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

# పరువు నష్ట కేసులో రాహుల్‌కు ఊరట

## అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్

### సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా. ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథికి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేథీ జిల్లాలో పురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.

# తెలంగాణ బద్ధవ్యతిరేకి రేవంత్ రెడ్డి

### సీఎం కావడం జీర్ణించుకోలేకపోతున్నాం

### షాద్‌నగర్ బిఆర్ఎస్ సమావేశంలో హరీష్ రావు

ఒక్కరోజు కూడా జై తెలంగాణ అనని వ్యక్తి, ఒక్కరోజు కూడా అమరుల స్థూపం వద్ద పువ్వు పెట్టని రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ సీఎం కావడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గతంలో ఉద్యమకారుల మీదికి తుపాకీ పట్టుకొని పోయిన వ్యక్తిని ఈరోజు అసెంబ్లీలో సీఎం కుర్చీలో చూస్తే చాలా బాధగా ఉందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.. గంటలో షాద్‌నగర్‌లో ఉంటా అన్నారు. తన ఇల్లు కొంచెం ఇటుసైడే ఉంటదని, మిమ్మల్ని ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే మీ ఫోన్ కాల్ తో గంటసేపట్లో వచ్చేస్తానని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టినా అధైర్యపడొద్దని.. కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. తెలంగాణ కోసం సిరిపురం యాదయ్య ప్రాణాలు త్యాగం చేసిన రోజు నేడు. నిప్పు అంటించుకొని అమరుడు అయ్యాడు. ఎంతో మంది ఉద్యమకారుల పోరాట ఫలితం నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ సందర్భంగా అమరులు అందరికీ హరీష్ రావు జోహార్లు. చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారు. కానీ రాష్ట్ర సాధనలో ఏ పాత్రలేని వ్యక్తి నేడు తెలంగాణ సీఎం అయ్యారంటూ రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అమరవీరులకు ఒక్క నాడు పువ్వు పెట్టని వ్యక్తి, ఒక్కనాడు జై తెలంగాణ అని వ్యక్తి సీఎం కావడం బాధాకరం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో షాద్ నగర్ ఎంతో క్రియాశీలకంగా పాల్గొంది. బీఆర్ఎస్ పార్టీకి కూడా అండగా నిలిచిందన్నారు. కానీ మొన్న జరిగిన ఎన్నికల్లో 7 వేల ఓట్లతో ఓడిపోయాం, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు వారికి ఓటు వేశారని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

# బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

### కృష్ణానది ఒడ్డున కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు

### ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు

### ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ

పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది.తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన భాజపా విజయ సంకల్పయాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్లలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ

మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. మోడీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.

# యూనియన్ బ్యాంక్ లో 27 కోట్ల ఘరానా మోసం.

### - రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో



రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పుడు ధృవ పత్రాలు సమర్పించి బ్యాంక్ కు 27 కోట్ల రూపాయల కుచ్చు టోపీ... 2016 లో అప్పటి ఆంధ్ర బ్యాంక్ లో పని చేస్తున్న మేనేజర్, లీగల్ టీమ్, బ్యాంక్ ఏజెన్సీ, చాటెడ్ అకౌంట్ సభ్యులందరూ కలిసి వివిధ కంపెనీలకు తక్కువ విలువ గల స్థిర, చరాస్తులను ఎక్కువ వాల్యువేషన్ గా చూపి లోన్ రూపంలో 27 కోట్లు మాయం చేసిన మాయగాళ్ళ ను అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీస్లు.

# అల్లికలు నేర్చుకున్న మహిళలు

మండల పరిధిలో సూరారం గ్రామంలో, 20, రోజులపాటు రైతువేదిక వద్ద మగ్గం వర్క్ నేర్పించడం జరిగింది.మగ్గం వర్క్ నేర్చుకున్న మహిళలందరికి.నాబార్డ్ స్పెషల్ ఆఫీసర్ శిశిల్ కుమార్ సార్ , చేతుల మీదగా అల్లికలు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ గోపినంద రెడ్డి సార్ , ట్రైనర్ రాజేశ్వరి,మరియు గ్రామసంఘం అధ్యక్షురాలు తలకొక్కుల మాధవి కార్యదర్శి తులసి , అలాగే వివోఏ లు వడ్లూరి నాగరాజు , ఊర్మిళ మరియు మహిళలు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

### 6వేల బస్సులు నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడి

మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే బస్సులు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. రద్దీ అధికంగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడి నుంచి బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్ద మొత్తంలో మేడారం జాతరకు బస్సులను తిప్పుతున్నందున రెగ్యులర్ సర్వీసులను తగ్గించాం. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశముంది. ఈ సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలి. మేడారం జాతర పూర్తయ్యే వరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నా. తెలంగాణకే తలమానికమైన ఈ పండుగను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

### అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి పర్యటించి ఎమ్మెల్యే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇంటింటికి తిరుగుతూ కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి, విద్యుత్ దీపాల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పారిశుధ్య పనులను సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదని, అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రథమ కర్తవ్యం అని అన్నారు.

కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా కాలనీలో నెలకొన్న విద్యుత్, పారిశుధ్య సమస్యలను అధిగమించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్ రఘు యాదవ్, రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, రాజేష్ యాదవ్, షేక్ ఫయీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష

### కోదాడ పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు..

### కోదాడ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు......

### కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం........



కోదాడ పట్టణ అభివృద్ధి పనులపై భారీ నీటి పారుదల,సివిల్ సప్లై శాఖ మంత్రి. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి మంగళవారం హైదరాబాదులో మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీయుఎఫ్ఐడిసి) ద్వారా 20 కోట్ల రూపాయలు, అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరాకు 25 కోట్ల రూపాయలు, శ్రీరంగాపురం, బాలాజీ నగర్ నందు రెండు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లు నిర్మించుటకు 2 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈనెల 23న మంజూరైన నిధులకు చేపట్టవలసిన పనులకు సంబంధించి శంకుస్థాపనకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పట్టణభివృద్ధికి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానని మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయాలని మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, కమిషనర్. రమాదేవి, పబ్లిక్ హెల్త్ డి.ఈ.ఈ రమాదేవి లు పాల్గొన్నారు............



# భక్తిభావాన్ని చాటుకున్న ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్.



పటాన్చెరు ఫిబ్రవరి 20 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో%--%ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి స్వామి దేవాలయం కోసం రూ.51వేలు విరాళంగా అందించారు. ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన ప్రార్ధన మందిరాల నిర్మాణానికీ తన వంతుగా ముందుకుకొచ్చి సాయం అందించడాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ లక్కాకుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా మంగళవారం అధికారులు,సూపరవైజర్లు, కార్మికులు, తోటి కోటి డ్రైవర్లు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. రూ.50వేలు జమచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం పేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి, తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్లు మిల్కూరి శ్రీనివాస్, తాళ్లపల్లి సంతోష్,గుర్రాల అశోక్, పోస్ట్ మెన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సన్మానం పెద్దపల్లి



రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగిరి

మండలంలోని కల్వచర్ల గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి దంపతులను మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అవరణం లో గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సర్పంచ్ హయాంలో ఆలయానికి చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాట రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీష్ గౌడ్, వీరవెని రాయమల్లు గౌడ్, బూరుగు భూమయ్య గౌడ్, కాట శంకర్ గౌడ్,విరవేని శ్రీనివాస్ గౌడ్, కాట మల్లయ్య గౌడ్,కాట రాజేందర్ గౌడ్, మల్యాల మోహన్ గౌడ్,మల్యాల గణపతి గౌడ్,బొల్లాపల్లి కృష్ణ గౌడ్,బూరుగు సదానందం గౌడ్, జవాజి శ్రీనివాస్ గౌడ్, తాటి సురేష్ గౌడ్,బొనగాని శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం సంపత్ గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, ఆరెల్లి ప్రవీణ్ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్,బొనగని సతీష్ గౌడ్, మెడగని రాంబాబు గౌడ్, బొమ్మ వెంకటేష్ గౌడ్,పురెళ్ళ అనిల్ గౌడ్,గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత పట్టణ అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన కూడళ్లలో 38లక్షలతో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి స్థానిక పద్మావతి నగర్ కూడలి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా రూపుదిద్దుకున్న పరిస్థితుల్లో నగరం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నేడు పట్టణంలో 38లక్షల రూపాయల తో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నియంత్రించేందుకు సిగ్నల్స్ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రవీణ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జీవన జ్యోతిర్లింగ నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి విరాళం అందజేసిన కటికే గణేష్

పటాన్చెరు ఫిబ్రవరి 20 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి తన వంతు సహాయంగా దైవభక్తితో శివాలయ గుడి నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం అందజేసిన కటికే గణేష్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి నాకు తోచిన సహాయం చేశానని ప్రతి ఒక్కరు తమకు తోచిన సాయం చేసి దైవభక్తిని పెంపొందించుకోవాలని మన గ్రామాన్ని శివాలయ దేవాలయం తొందరగా పూర్తి అయ్యే విధంగా ప్రతి ఒక్క దాత ముందుకు రావాలని ఆ శివుని ఆశీస్సులు అందరికీ ఉంటాయని కటికే గణేష్ అన్నారు ఆయన ఈరోజు శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు 25 వేల రూపాయలు అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు.

# గావుచలో అభయాన్ సమావేశంలో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు



జన వాహిని న్యూస్ శాయంపేట : ఈరోజు భారతీయ జనతా పార్టీ శాంపేట మండల కేంద్రంలో గావుచలో అభయాన్ సమావేశంలో భాగంగా ముఖ్య కార్యకర్తలతోటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన గడ్డం రమేష్ గారి ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాయ రాకుల మొగిలి గారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచించిన జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి పథకాలు గ్రామ గ్రామాన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా ప్రతి బూతులలో కార్యక్రమాలు చేపట్టాలని లబ్ధిదారులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి సంక్షేమ పథకాలను చేరే విధంగా కృషి చేయాలని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని మూడవసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు దిశగా 400 సీట్లకు పైగా గెలుపొందాలని అని అన్నారు ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ గారు ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజుగారు కిసాన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కానుగుల నాగరాజు గారు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీకాంత్ గారు బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి గారు, కోమటి శేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా,నంద్యాల పట్టణం అభివృద్ధి చూసిన,రాష్ట్ర అభివృద్ధి చూసిన నారా చంద్రబాబు నాయుడు గుర్తుకొస్తారు..

నంద్యాల పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో నంద్యాల సాయిబాబా నగర్ మొదలుకొని గాంధీ చౌక్ వరకు ఇరుకైన రోడ్లను ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా రోడ్లను వెడల్పు చేశారు. నియోజకవర్గం ప్రజలందరికీ తెలిసినదే కదా. దీని ద్వారా ద్విచక్ర వాహనదారులు,కార్లలో పోయే ప్రయాణికులు, పాదచారులు,సైకిల్ పై పోయే వ్యక్తులు చాలా సురక్షితంగా రోడ్లు వెడల్పు చేయడం వల్ల ఎంతో సునాయాసంగా ప్రయాణం చేయగలుగుతున్నారు అంటే దీనికి ప్రధాన కారణం మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చేశారు. ఇంకోవైపు రోజు వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఎలాంటి అభివృద్ధి చేయకపోయినప్పటికీ సిగ్గు,శరం లేకుండా అభివృద్ధి చేసిన వాటిని కూలగొడుతూ నిర్మాణం చేయడం పర్సంటేజీలతో దోచుకుంటూ నేడు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు ఎక్కడ మీరు అభివృద్ధి చేశారు ? తెలుగుదేశం పార్టీ హాయంలో నిర్మించిన డివైడర్లను,ఎత్తైన చెట్లను తొలగించి పర్సెంటేజీలు తీసుకుంటూ వాటిని నిర్మాణం చేయడం అభివృద్ధి అంటారా? అభివృద్ధి అంటే రోడ్లు లేని చోట రోడ్లు వేయడం,డివైడర్లు లేని చోట డివైడర్లు నిర్మించడం,ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురి కాకుండా చూడడం అలాంటి స్థలాలలో అభివృద్ధి చేయాలే కానీ అభివృద్ధి చేసిన వాటిని కూల్చి నేడు అభివృద్ధి చేశామని నంద్యాల వైసిపి నాయకులు సిగ్గు లేకుండా మాట్లాడుతూ నీతులు చెప్తారా అభివృద్ధి అంటే డెఫినేషన్ తెలియని వాళ్ళు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. నారా చంద్రబాబునాయుడు నవ సమాజ నిర్మాణం కోసం భావితరాలకు ఉత్తమ భవిష్యత్తును అందించడానికి తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసింది. అభివృద్ధి అనేది సామాజిక,ఆర్థిక సాంస్కృతిక మరియు పర్యావరణం వంటి వివిధ రంగాలలో అభివృద్ధి చేసిన వారు నారా చంద్రబాబునాయుడు. అభివృద్ధి అనేది వ్యక్తులు మరియు సంఘాల జీవన నాణ్యతను మెరుగుపరచడం,సామర్థ్యాలు,అవకాశాలను మెరుగుపరచడం మరియు పేదరికం అసమానతలను తగ్గించే గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది నారా చంద్రబాబు నాయుడు అనే సత్యాన్ని తెలుసుకో వాల్సిందిగా



తప్పుడు ప్రచారం చేసే వైసిపి నాయకులకు హెచ్చరిక చేస్తున్నాం.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్.

## మూగ చెవిటి చిన్నారికి సీఎంఆర్ఎఫ్ ద్వార 4లక్షల 50వేల కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ వినికిడి యంత్రం అందజేత... ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

_ నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్.

నంద్యాల పట్టణం 33వ వార్డుకు చెందిన మూగ చెవిటి తో బాధపడుతున్న చిన్నారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 4 లక్షల 50 వేల రూపాయల విలువగల వినికిడి యంత్రాన్ని మంగళవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిరెడ్డి చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టు మూగ చెవిటితో బాధపడుతున్న చిన్నారికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ నిర్వహించి చిన్నారికి వినికిడి యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని కారణాలవల్ల చిన్నారికి ఏర్పాటుచేసిన వినికిడి యంత్రం పనిచేయకపోవడంతో చిన్నారి తల్లి స్థానిక కౌన్సిలర్ ఎద్దు మనోరంజని దృష్టికి తీసుకురాగా ఆ చిన్నారికి అవసరమైన వినికిడి యంత్రాన్ని అందజేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వెనువెంటనే బాధిత చిన్నారికి 4లక్షల 50వేల రూపాయాల విలువ గలిగిన వినికిడి యంత్రాన్ని అందించేందుకు చర్యలు చేపట్టి స్వల్ప వ్యవధిలోనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వినికిడి యంత్రాన్ని చిన్నారికి అందజేయడం జరిగిందన్నారు. బాధిత చిన్నారి తల్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి స్థానిక కౌన్సిలర్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారి తల్లి మాట్లాడుతూ తనకు ఇద్దరు సంతానం కలుగగా ఆ ఇద్దరు పుట్టుకతోనే మూగ చెవిటి వారని,ఇటువంటి స్థితిలో తాను బాధపడుతున్న సందర్భంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా చిన్నారులకు విలువైన ఖర్చుతో కూడిన



ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులు వినికిడి లోపం నుండి బయటపడి వారు చక్కగా చదువుకుంటున్నారని,కొన్ని కారణాల రీత్యా వినికిడి యంత్రం పనిచేయకపోవడంతో తిరిగి మాటలు రాక ఎంతో ఇబ్బంది పడుతున్న తన చిన్నారి పరిస్థితిని స్థానిక కౌన్సిలర్ ఎద్దు మనోరంజని ద్వారా ఎమ్మెల్యేకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆయన వెంటనే సహృదయంతో స్పందించి స్వల్ప వ్యవధిలోనే ఎంతో ఖరీదైన వినికిడి యంత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. తన చిన్నారులకు సాయం అందించిన ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆమె తెలిపారు.

## కొడకంచి శ్రీ ఆదినారాయణ స్వామి రథోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్



### -శ్రీ ఆదినారాయి స్వామిని దర్శించుకున్న కాటా శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు ఫిబ్రవరి 20( జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోనికొడకంచి గ్రామంలో ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవం పాల్గొనిదర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కాట శ్రీనివాస్ గౌడ్ కొడకంచి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు ఈ జాతర ఉత్సవాల్లో వివిధ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి జాతర ఉత్సవంలో పాల్గొనడం జరిగింది తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామివారి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడి ప్రజలు ప్రజాప్రతినిధులు తెలపడం జరిగింది.

**నంద్యాల జిల్లా,నంద్యాల పట్టణం అభివృద్ధి చూసిన,రాష్ట్ర అభివృద్ధి చూసిన నారా చంద్రబాబు నాయుడు గుర్తుకొస్తారు..**

## కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు.

### - బీజేపీ ప్రభుత్వంతో నే అభివృద్ధి సాధ్యం.

### - నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్.



కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతో రాష్ట్రప్రభుత్వం సోకులు చేసుకుంటూ,అభివృద్ధి చేశామని వైసిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు ధ్వజమెత్తారు. స్థానిక బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం రేపటి నుంచి నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర రూట్ మ్యాప్ పై ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వివరిస్తూ వైసిపి ప్రభుత్వ పాలనపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం అన్నారు. 5కోట్ల ప్రజల తో ఆడుకుందాం రా కాదని ప్రజల జీవితాలతో ఆడుకున్నారు అని ఎద్దేవా చేశారు. వైసిపి అవినీతి,అరాచక పాలనకు చమర గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు. కేంద్రం నిధులు ఇస్తే కానీ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్రం అప్పులు ఇవ్వకపోతే పూట గడవదని అన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదని అన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేని రాష్ట్రం అన్నారు. అభివృద్ధి లేకుండా అవినీతి రాజ్యం ఏలుతున్నరని అన్నారు. కార్పొరేషన్ లకు నిధులు లేకపోవడంతో నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు కార్యాలయాలు లేవు,కుర్చీలు లేవు కేవలం కార్యకర్తల కోసం కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించారని ధ్వజమెత్తారు. పరిశ్రమలు రాకపోగా ఉన్నవి పారిపోయాయన్నారు. సర్పంచ్,ఎంపిటిసి,జెడ్ పి టి సి నిధులు మళ్లించిన ఘనత రాష్ట్రానికే దక్కుతుందని అన్నారు. కరోనా సమయంలో రాష్ట్రం చేతులు ఎత్తివేయడంతో కేంద్రం అడుకుందన్నారు. రాష్ట్రం నుంచి వచ్చే కరోనా బాధితులను పక్క రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసులు ఆపివేశారు అని గుర్తుచేశారు. ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సరఫరా చేసిన ఘనత రాష్ట్రానికే దక్కుతుందని అన్నారు. అమ్మఒడి లో రాక,రకాల జిమ్మిక్కులు ప్రదర్శించారని అన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని అన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాలకు నిధులు ఇచ్చిన ఘనత కేంద్రానిదే అని నిధులు ఎవరూ ఇచ్చారో చెప్పుకోలేని దుస్తుతి రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం నిధులు తప్పవని అన్నారు. కేంద్రం,రాష్ట్రం,నంద్యాల అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని అన్నారు. అనంతరం సీనియర్ బీజేపీ నాయకులు కసెట్టీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఢిల్లీలో బీజేపీ సమావేశంలో దిశానిర్దేశం చేశారని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో 10 ఏళ్లలో 5కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారు పైకి వచ్చారని అన్నారు.10 కోట్ల మందికి ఉచితంగా ఉజ్వల గ్యాస్ అందించారని పేర్కొన్నారు. గ్రామాల్లో శుద్ధ జలాలు,గర్భిణీ లకు పౌష్టిక ఆహారం,యువతకు ఉజ్వల భవిషత్తు,రైతులకు,పించాన్ దారులకు నేరుగా అకౌంట్లో,ఒలంపిక్ క్రీడాకారులకు,ప్రోత్సాహకాలు,క్రీడా నైపుణ్యం,అంగాన్ వాడి కేంద్రాలు,పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు,రైతులు లాభపడతానికి చిరు ధాన్యాల ఉత్పత్తి తో పాటు 2047 కు దేశం వికసిత భారత్ గా చూడాలన్నదే బిజెపి ప్రభుత్వం ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో కసెట్టీ చంద్రశేఖర్,కృష్ణారెడ్డి,స్వాతి,లింగన్న,రమేష్,మదు గోపాల్,గురు బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 24 25 లలో గాంధారి మైసమ్మ జాతర కరపత్రాలు ఆవిష్కరణ



ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కల గుట్ట వద్ద నిర్వహించే గాంధారి మైసమ్మ జాతర కరపత్రాలను, ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు భూమేష్ ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 23, 24, 25 లలో గాంధారి మైసమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట సమీపంలో గాంధారి మైసమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయక పోడు యూత్ అధ్యక్షుడు ఆసునూరి ప్రభాకర్ తిమ్మాపూర్, నాయకులు సాదు, చిన్నయ్య, పిట్టల రాజన్న, తట్ర రమేష్, పిట్టల భూమేష్, ఆసునూరి ఎంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో శేఖర్



ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్. వెల్గటూర్ మండల కేంద్రంలో నిధుల ద్వారా ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ మంజూరు చేయించిన15 లక్షల నిధులతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు జిపి స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో శేఖర్ శంకుస్థాపన చేశారు. . ఇవేగాక నిధులతో పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇట్టి నిధుల మంజూరుకి కృషి చేసిన ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వవిప్ అడ్లూరీ లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్ గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుమ్ముల మల్లేష్, గుమ్ముల వెంకటేష్, గుమ్ముల సతిష్, ద్యావనపల్లి శ్రీనివాస్, గుమ్ముల అజయ్,జూపాక ప్రవీణ్, ముద్రకోల వేణు,నవల్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీకి సోషల్ మీడియా ఇంచార్జ్‌గా పద్మిని..



ఫిబ్రవరి 20. జనవాహిణి న్యూస్.:ఫిబ్రవరి 20 : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్లోని 133 డివిజన్ కి చెందిన పద్మిని ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీకి సోషల్ మీడియా ఇంచార్జ్గా నియామకానికి అభినందనలు తెలిపారు,పద్మిని మాట్లాడుతూ పార్టీ పట్ల కృషి, అంకితభావం నిజాయితీగా పని చేస్తానని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్, ఎదురుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి, హైదరాబాద్ కార్యాలయం:కొండేటి శ్రీధర్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్రఅధ్యక్షులు 19.02.2024న హైదరాబాద్‌లోఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ నియామకం-2024 ఉపాధ్యక్షులు: ప్రధాన కార్యదర్శులు: కార్యదర్శులు: కోశాధికారి: జాయింట్ ట్రెజరర్ కార్యాలయ ఇంఛార్జ్: ఆఫీస్ కో-ఇంఛార్జులు: వక్తలు: మీడియా ఇంఛార్జ్: సోషల్ మీడియా ఇంఛార్జ్: భారతీయ జనతా పార్టీ 1.జి జగ్జీవన్ 2. ఓం ప్రకాష్3.కాంచన కృష్ణ 4.జి అంబేద్కర్ 5. శివాజీ కాసిపేట 6.జలాల్ శివుడు 1. కుమ్మరి శంకర్ 2 శ్రీకాంతి కిరణ్ 3.ఎన్ మొగులయ్య 1.పి. విజయ్ బాబు 2 .మదారి చంద్రశేఖర్ 3. కపిల్ బరాబరి 4.కర్నే పాండు 5.స్పందన 6. వై ప్రశాంత్ .బచ్చిగల రమేష్ పి. సత్యనారాయణ నందు1.రామదాసు 2.సతీష్ 3.విట్టల్ 5.అరవింద 1.చౌడ రమేష్ 2.ప్రవీణ్ బగ్గీ 3.మేడి కోటేష్ 4.కౌడి సురేందర్ 5.కొండ్రుపుషోత్తం 6.ఆడాళ్ల రమేష్ 7.గడ్డం మహేందర్ 8.ఏలూరు శ్యామ్ 9. ప్రకాశరావు .మధు కం.పద్మిని బట్లూలీ (డా. బి. ఉమాశంకర్) రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి

# సినిమా వార్తలు



## పాత జ్ఞాపకాలు అమోఘం
## బికినీ ఫోటోలను విడుదల చేసిన ఇలియానా

గోవా బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్‌నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుతుంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్‌లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్‌ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్‌తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్టనర్‌తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫోటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్‌నర్ మైఖేల్ డోలాన్‌తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.



## ఫర్హాన్ అక్తర్ డాన్ 3 లో కియారా

రామ్ చరణ్ తో 'గేమ్ చెంజర్' సినిమా చేస్తున్న బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఇప్పుడు మరో పెద్ద ఛాన్స్ కొట్టేసింది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీయబోయే 'డాన్ 3' సినిమాలో కియారా అద్వానీ చేస్తున్నట్టుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇందులో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుండగా, అతనికి జోడీగా కియారా అద్వానీ చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇది ఇంతకు ముందు తీసిన 'డాన్' సినిమాకి రెండో సీక్వెల్ గా రావటం విశేషం. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ సామాజిక మాధ్యమం ద్వారా ఈ విషయాన్ని చెపుతూ, మా డాన్ యూనివర్స్‌కి స్వాగతం అంటూ కియారా అద్వానీ కి చెప్పారు. కియారా మొదటిసారిగా రణవీర్‌సింగ్‌తో ఈ సినిమాలో నటిస్తున్నారు, ఇంతకు ముందు ఆమె రణవీర్ సింగ్ తో చెయ్యలేదు. ఇంతకు ముందు వచ్చిన రెండు సినిమాలలో షా రుఖ్ ఖాన్, ప్రియాంక చోప్రా నటించారు, ఇప్పుడు రణవీర్ సింగ్ ఈ మూడో సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు.ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుందని అంటున్నారు, ఇందులో కియారా అద్వానీ ఒక యాక్షన్ పాత్రలో కనిపించ నున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కియారా ఇంకో యాక్షన్ సినిమాలో కూడా నటిస్తున్నారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిపి నటిస్తున్న 'వార్ 2'లో కూడా కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. ఇంతవరకు యాక్షన్ పాత్రలు చెయ్యని కియారా ఇప్పుడు ఈ 'డాన్ 3', 'వార్ 2' లతో, యాక్షన్ జానర్‌లో కూడా తన ప్రతిభ చూపించుకోవడానికే అవకాశం దక్కింది. అలాగే తెలుగులో 'గేమ్ చెంజర్' లో రామ్ చరణ్ పక్కన నటిస్తోంది. దీనికి శంకర్ దర్శకుడు. ఈ సినిమా తెలుగుతో పాటు అన్ని భాషల్లో విడుదలవుతోంది.





## నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి
### హాజరు కానున్న పలువురు ప్రముఖులు

గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్‌ను ఎ÷-లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. వారి లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రాహ్ ఎస్ ఖాన్, రోమీలతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్‌లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మీ మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్‌లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయటపెట్టారు రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరు పెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు. గోవాలో జరగనున్న డెస్టినేషన్ వెడ్డింగ్‌లో కొందరు సినీ సెలబ్రిటీలతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు.

## కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొ÷ల్ కేస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

Printed Published by VEERANNAGARI ANJI REDDY, Printed at M/S Daily Hinid Milan 5-6-64, Kattalmandi , Hyderabad 500001 Telangana State and published from Shop H.No. 6-39/9, Road